# Gītāñjali

Rabindranath Tagore

# గీతాంజలి

రవీంద్రనాథ్ ఠాగూర్

తెలుగు వ్యాఖ్య

**శ్రీమతి పి. శాంతాదేవి**

ఎమెస్కో

# GITANJALI

## 1

Thou hast made me endless
Such is thy pleasure.
This frail vessel thou
Emptiest again and again and
Fillest it ever with fresh life.

This little flute of a reed
Thou hast carried over hills and dales
And hast breathed through it
Melodies eternally new

At the immortal touch of thy hands
My little heart loses its limits
In joy and gives birth to utterance ineffable.

Thy infinite gifts come to me
Only on these very small hands of mine
Ages pass, and still thou pourest
And still there is room to fill.

ఈ గీతం, ఆత్మ ఈ ప్రపంచంలోకి రావడం గురించి, భగవంతునికి కృతజ్ఞతా పూర్వకమైన నివాళి లా కనిపిస్తుంది.

'నువ్వు నన్ను అంతు లేకుండా చేసావు' అంటూ మొదలవుతుంది. 'నేను' అనేది వ్యక్తి కానీ, ప్రపంచం కానీ, భూమి కానీ, అయితే అంతు లేకుండా ఉండదు. అందువలన మన నమ్మిక ప్రకారం, ఆత్మ అంతం లేనిది కాబట్టి ఇక్కడ నేనంటే ఆత్మే. ఆత్మని అంతం లేకుండా చేసావు, అది నీ అభీష్టం అంటున్నారు. నాజూకైన నా జీవన పాత్రని తిరిగి తిరిగి ఖాళీ చేసి మళ్ళీ మళ్ళీ నవ జీవంతో నింపుతూ ఉంటావు అన్నారు.

అంటే ఈ ఆత్మకి ఒక శరీరం ఇచ్చి, ఒక జీవితం తయారు చేస్తున్నారు. ఎవరు? భగవంతుడు! తన జీవితం అనే పాత్రను ఖాళీ చేయడం, అంటే ఆ శరీరం మరణించడం, మళ్ళీ నవజీవం పొందడం అంటే ఇంకొక శరీరం ధరించడం. ఇలా ఈ ఆత్మ అనేక సార్లు వేరు వేరు శరీరాలు ధరిస్తూ ఒక శరీరం విడిచి, ఇంకో శరీరాన్ని పొందుతూ ఉంటుంది. అదే జీవన పాత్ర తిరిగి తిరిగి ఖాళీ కావడం, నవజీవంతో నిండడం.

తరువాతి పాదంలో వ్యక్తి జీవితాన్ని రెల్లు పిల్లనగ్రోవి, లేక వేణువుతో పోలుస్తున్నారు. పశులకాపరి తన ఆవులను, లేకపోతే మేకలను కొండలు, కోనలు, లోయల్లో మేపడానికి తీసికెళ్తాడు. అవి మేస్తుండగా, ఆ పశులకాపరి తన పిల్లనగ్రోవితో పాటలు పాడుకుంటూ ఉంటాడు. భగవంతుడు పెద్ద పశువులకాపరి. ఈ ప్రపంచాన్ని కాసేది ఆయనే. ఆయన వ్యక్తుల జీవితాల్లో రాగాలు పలికిస్తాడు. కొన్ని సంతోష భరితమైనవి, కొన్ని విషాద భరితమైనవి. అంతేకాక ఈ అనుభవాలన్నీ ప్రతి వ్యక్తికి కొత్తవే. ప్రతీ జీవితంలో కొత్త కొత్త అనుభవాలను కల్పించడమే, కొత్త రాగాలు, ఎప్పటికి కొత్త రాగాలు పలికించడమంటే. అందువలన ఈ చిన్న రెల్లు పిల్లనగ్రోవిని నీ వెంట కొండ కోనల్లోతిప్పుకొని, కొత్త కొత్త రాగాలను పలికిస్తున్నావు అన్నారు. ఈ రాగాలకు పులకించి, భగవంతుని అమృత స్పర్శ వలన ఆ వ్యక్తి గుండె, తన పరిధుల్ని దాటి, వర్ణించలేని అనుభూతులు పొందుతుంది అన్నారు. భగవంతుడు కలిగించిన ఈ అనుభవాలకు వ్యక్తి పులకితుడవుతాడు.

వ్యక్తి జీవితం చిన్నది. అనంత కాలంతో పోలిస్తే ఒక వ్యక్తి యొక్క ఒక జీవితం చిన్నది కదా! భగవంతుడు అంతు లేని కానుకలిస్తాడు మనిషికి. ఈ భూమి మీద మనుగడ సాగించడానికి వచ్చిన వ్యక్తికి, భూమి లోపల, పైన ఉన్న సంపద అంతా

కానుకే గదా! జీవితం ఒక కానుక; జీవించడానికి ఇచ్చిన వనరులన్నీ కానుకలు. ఈ కానుకలు అనుభవించడానికి ఇచ్చిన శక్తి, అవకాశం కానుకలు. ఇవి ఐహికమైన కానుకలు. ఇక తనను కనుక్కోవాలని వ్యక్తికి తపన కలిగించడం, ఆ తపనకు అనుగుణంగా అనుభవాలు కలుగచేయటం, ఒక్కొక్క వ్యక్తికి ముక్తి కలుగచేయడం, ఆధ్యాత్మిక శక్తి నివ్వడం, ఇవన్నీ కానుకలే! ఇన్ని కానుకలు మనిషికి ఇస్తూ, చిన్న జీవితమనే దోసిలి లో ఆ కానుకలు వర్షిస్తూనే ఉన్నాడు భగవంతుడు. ఎన్ని ఇచ్చినా, ఇంకా దోసిలి లో చోటు ఉంటుందట. ఎందుకు? వ్యక్తి కోరికలు అనంతం కాబట్టి. ఎన్ని కోరికలు తీరినా, మళ్ళీ మళ్ళీ కోరికలు పుడుతూనే ఉంటాయి. అందుచేత ఆ దోసిలి నిండే ప్రసక్తి ఉండదు. భగవంతుడు అంతులేకుండా కానుకలు ఇస్తూనే ఉన్నా, తీసుకునే చెయ్యి ముందుకు సాగుతూనే ఉంటుంది. ఒక్క చిన్న వాక్యంలో మనిషి నైజం ఎంత బాగా చెప్పారు! మనిషిలో కోరికలు ఉన్నంత కాలం ప్రపంచం నడుస్తూనే ఉంటుంది. కోరికలు లేని వారు దివ్యాత్ములు. తన కోసం కోరికలు లేని వారు మహాత్ములు.

ఆ విధంగా, నా కోరికలు నువ్వు తీరుస్తూనే ఉన్నావు ప్రభూ! నాకు జన్మనిచ్చావు. నాలో జీవం, చైతన్యం నింపావు. జ్ఞానం నింపావు. ఇంకా, ఇంకా ఏమి కావాలన్నా ఇస్తూనే ఉన్నావు అంటూ కృతజ్ఞతా పూర్వకమైన నివాళి ఈ గీతం.